# 37

# దేవుని సార్వభౌమత్వ మహాత్మ్యము

## (యెషయా 40)

యెషయా 40వ అధ్యాయము యొక్క చర్చినీయాంశం, దేవుని సార్వభౌమ ఘనతాప్రభావముల గాంభీరమై యున్నది. సాటిలేని ఆయన వాక్యము నిరంతరము నిలిచియుండును (1–11 వచనాలు). దేవుని సృజనాత్మకమైన చర్యల గూర్చిన ప్రశ్నల పరంపర ఆయన విశిష్ఠతను ప్రదర్శించుచున్నది (12–17 వచనాలు). చేతి పనులలో నిపుణుడైనవాడు ఒక విగ్రహమును రూపొందించి అటుతరువాత తానే స్వయంగా చేసినదానిని పూజించుటలో గల మూర్ఖత గమనించబడుచున్నదని యెషయా ప్రస్తావించాడు (18–20 వచనాలు). ఆ తరువాత దేవుడే సృష్ఠియంతటికి ప్రభువైయున్నాడనియు (21–26 వచనాలు) మరియు లోకమంతయు ఆయన ఆధీనములోనే ఉన్నదనియు (27–31 వచనాలు) యెషయా మరొకసారి నొక్కి వక్కాణించుటకు మొదలుపెట్టాడు.

### సాటిలేని దేవుని వాక్యము (40:1–11)

40వ అధ్యాయంలోని ప్రారంభ వచనములు మిగిలిన గ్రంథమంతటికి ఒక పీఠిక కాగలవు.[1] చర్చనీయాంశం ఇది మొదలుకొని ఇకముందు తీర్పు కాదు. కానీ సర్వశక్తిమంతుడైన దేవుని ద్వారా సాధింపబడు పునరుద్ధరణయై యున్నది. ఆయన ప్రణాళికలనుగాని ఆయన వాగ్దానములను గాని భంగపర్చగల స్తోమత ఏ మానవ శక్తికిని లేదు. దేవుడు తన ప్రజల పక్షమున కలిగియున్న ఆందోళనను ఆయన యొక్క ఓదార్పును, కాపుదల, మరియు మార్గనిర్దేశనములో మనమిక్కడ చూచుచున్నాము.

**"నా ప్రజలను ఓదార్చుము" (1, 2 వచనాలు)**

> మీ దేవుడు సెలవిచ్చిన మాట ఏదనగా,
> –నా జనులను ఓదార్చుడి ఓదార్చుడి
> యెరూషలేముతో ప్రేమగా మాటలాడుడి
> ఆమె యుద్ధకాలము సమాప్తమయ్యెను
> ఆమె దోషరుణము తీర్చబడెను
> యెహోవా చేతివలన ఆమె తన సమస్త పాపముల నిమిత్తము రెండింతలు పొందెనను
> సమాచారము ఆమెకు ప్రకటించుడి.

యెషయా గ్రంథంలోని ఈ భాగములో (40–48 అధ్యాయములు) గల ముఖ్య తలంపు వచనములో గుర్తింపబడినది: ఓదార్పు. దేశబహిష్కృతులై బబులోను దేశములో చెరగా పట్టబడి ఉండువారి కొరకు ప్రవక్త ఓదార్పును కలుగజేయు మాటలను రచించుచుండెను. "ఓదార్పును" (*nacham*) తెలియజేయు ఏదో ఒక మాట ఈ గ్రంథంలో పదునాలుగు పర్యాయములు అగుపించును; వీటిలో నుండి 12 వరకు 40–66 అధ్యాయాలలో

కనబడును.[2] ఈ క్రియాపదము అభయమును సహాయము చేయునను నిబద్ధతతో సంఘటితము చేయుచున్నది. దేవుడు యూదాను “నా ప్రజలు” అని సంబోధించుచు, ఆయన వారిని విసర్జించనని మరింత ఎక్కువ అభయమునిచ్చాడు. “మీ దేవుడు సెలవిచ్చిన” అను పదజాలము అసంపూర్ణ భూతకాలములో ఉండి, “సెలవిచ్చుచునే యున్నాడు” లేక “సెలవిచ్చుటను కొనసాగించుచున్నాడు”[3] అను ఒక అభిప్రాయమును కలుగజేయుచున్నది.

“ప్రేమగా మాటలాడుట” (2 వచనం) అనగా “హృదయముతో మాటలాడుడి” అనునది అక్షరార్థమై యున్నది. నిరాశతో అధైర్యముగానున్న వారికి ప్రోత్సాహమునిచ్చు మాటలు చెప్పుట అనునది ఇచ్చుటగల మరొక అభిప్రాయము. సందేశములోని సారాంశము, “అది that (*ki*) అని” పరిచయము చేయబడుచున్న మూడు ఉపవాక్యములలో, ఓదార్పునిచ్చుటకు గల హేతువులోనున్న ఉద్దేశముతో, సుస్పష్టంగా వివరింపబడియున్నది. వచనము 2లో ఇవ్వబడిన ఆశీర్వాదముల గూర్చి Edward J. Young ఈ విధంగా చెప్పుచున్నాడు,

> ఓదార్పు గూర్చిన మూడింతల సందేశము ఈ వచనములో ఎంతో ముక్తసరిగా ప్రకటింపబడిన విషయము. వాస్తవమునకు మూడింతల ఘోషణకు లేక తదుపరి అధ్యాయాల్లో వెల్లడింపబడిన ఓదార్పు గూర్చిన ప్రబోధమునకు అనుగుణముగానున్నదని మనకు సూచింపబడుచున్నది. ఈ లెక్కచొప్పున 40:2–48:22లో యెరూషలేము యొక్క విమోచన మరియు తీర్పు నుండి కలుగు విడుదలను ప్రవక్త ఆమెకు ప్రకటన చేయుచున్నాడు. 49:1–57:21లో ఇశ్రాయేలు చేసిన పాపములకు ప్రతిఫలముగా దేవుడు ఆమెకు అనుగ్రహించు రక్షణ విషయమును యెషయా బోధించుచున్నాడు. చివరిగా 58:1–66:24లో ఇశ్రాయేలుకు కలుగబోవు సమృద్ధియైనదియు ఆశ్చర్యకరమునైన రక్షణ చిత్రీకరింపబడినది.[4]

## “దేవుని వాక్యము నిరంతరము నిలుచును” (3–8 వచనాలు)

> ఆలకించుడి, అడవిలో ఒకడు ప్రకటించుచున్నాడు
> ఎట్లనగా – అరణ్యములో యెహోవాకు మార్గము సిద్ధపరచుడి
> ఎడారిలో మా దేవుని రాజమార్గము సరాళము చేయుడి.
> ప్రతి లోయను ఎత్తు చేయవలెను
> ప్రతి పర్వతమును ప్రతి కొండను అణచవలెను
> వంకరవి చక్కగాను కరుకైనవి సమముగాను ఉండవలెను.
> యెహోవా మహిమ బయలుపరచబడును
> ఒకడును తప్పకుండ సర్వశరీరులు దాని చూచెదరు
> ఈలాగున జరుగునని యెహోవా సెలవిచ్చియున్నాడు.
> ఆలకించుడి, ప్రకటించుమని యొకడు ఆజ్ఞ ఇచ్చుచున్నాడు
> –నేనేమి ప్రకటింతునని మరి యొకడడుగుచున్నాడు.
> సర్వశరీరులు గడ్డియై యున్నారు
> వారి అందమంతయు అడవిపువ్వువలె ఉన్నది
> యెహోవా తన శ్వాసము దానిమీద ఊదగా గడ్డి యెండును పువ్వు వాడును
> నిశ్చయముగా జనులు గడ్డివంటివారే.
> గడ్డి యెండిపోవును దాని పువ్వు వాడిపోవును
> మన దేవుని వాక్యము నిత్యము నిలుచును.

"అడవిలో ఒకడు ప్రకటించుచున్నాడు" అని ప్రవక్త రచించాడు (3 వచనం). ఇది దేవుని స్వరము కాదు, ఏలయనగా ఆయన కొరకు ఒక మార్గము సిద్ధపరచవలెననునది అందులో గల సందేశమైయున్నది. యేసు కొరకు యోహాను ఒక మార్గమును సిద్ధపరచుచుండిన సందర్భములో ఈ వచనము నాలుగు సువార్తలలోనూ ఉపయోగించబడినది (మత్తయి 3:3; మార్కు 1:3; లూకా 3:4; యోహాను 1:23). "మన దేవుని కొరకు ఒక రాజ మార్గం" అనునది అంతకు మునుపు పేర్కొనబడిన "పరిశుద్ధ రాజమార్గము"నకు సరిపోయినదగును (35:8).[5] Clyde M. Woods దీని గూర్చి మాటలాడుచు ప్రాచీనకాలమందలి గొప్ప రాజుల కొరకు సిద్ధపర్చబడినటువంటి "ఒక ఊరేగింపు మార్గము" అని చెప్పుచున్నాడు.[6] వచ్చుచున్న రాజు కొరకు సిద్ధపర్చుటకు చేయబడిన కార్యమును వర్ణించుచూ 4వ వచనము 3వ వచనమును పెద్దదిగా చేసి వివరించుచున్నది.

"యెహోవా మహిమ బయలుపరచబడును" అని యెషయా రానైయుండిన రాజును గూర్చి చెప్పాడు (5 వచనం). "యెహోవా మహిమ" ఈ గ్రంథంలోని ప్రాముఖ్యమైన భావములలో ఒకటైయున్నది, సరిగదా, నిజముగా బైబిలంతటికిని ఒక ప్రాముఖ్యమైన భావమైయున్నది. దేవుని మహిమ దేవాలయములో నుండియు యెరూషలేములో నుండియు వెడలిపోవుటను యెహెజ్కేలు తన ప్రవచనములో వర్ణించాడు (యెహెజ్కేలు 9:1–11:25). దుర్మార్గపు పట్టణము దేవుని కాపుదలను కోల్పోయినదని ఈ సంఘటన తెలియజేసినది. ఈ విధంగా, ప్రస్తుత వచనములో, దేవుడు తన ప్రజల యెడల కలిగియున్న ఓదార్పును మరియు శ్రద్ధను ఆయన మహిమ తెలియజేయుచున్నది. "ఈలాగున జరుగునని యెహోవా సెలవిచ్చియున్నాడు" అను మాటలతో వాగ్దానము రూఢిపర్చబడినది. సందేశము యొక్క మూలమును మరియు ఖచ్చితంగా చెప్పబడిన విషయమును ఈ ఘోషణ నొక్కి చెప్పుచున్నది.

తాత్కాలికమైన "గడ్డి" (6 వచనం), లేక "సర్వశరీరులు" శాశ్వతమైన, "దేవుని వాక్యంతో" (8 వచనం) పోల్చబడినది. అరణ్యములో వేడిగాను, పొడిగాను ఉన్న గాలులు దాని మీద వీచునప్పుడు ఎండిపోయే గడ్డితో మానవులు పోల్చబడుతున్నారు (7 వచనం). ఈ గాలి "పచ్చని గడ్డితో పచ్చికబయళ్ళవలె నుండు పల్లె ప్రాంతాలను 48 గంటలలో లేక అంతకు తక్కువ సమయంలోనే గోధుమ రంగులోనికి మార్చివేయగలదు."[7]

పేతురు ఇదే పలుకును చూపిస్తూ, ఈ మూడు వచనములను ఉల్లేఖించాడు:

> ఏలయనగా,
>
> –సర్వశరీరులు గడ్డిని పోలినవారు, వారి అందమంతయు గడ్డిపువ్వువలె ఉన్నది; గడ్డి
> ఎండును దాని పువ్వును రాలును, అయితే **ప్రభువు** వాక్యము ఎల్లప్పుడును నిలుచును
> మీకు ప్రకటింపబడిన సువార్త యీ వాక్యమే (1 పేతురు 1:24).

యాకోబు కూడా ఇదే అభిప్రాయమును పరోక్షంగా సూచించుచు యిలా చెప్పుచున్నాడు,

> ఏలయనగా ఇతడు గడ్డిపువ్వువలె గతించిపోవును. సూర్యుడుదయించి, వడగాలి కొట్టి, గడ్డిని మాడ్చివేయగా దాని పువ్వు రాలును, దాని స్వరూప సౌందర్యమును నశించును; ఆలాగే ధనవంతుడును తన ప్రయత్నములలో వాడిపోవును (యాకోబు 1:10, 11).

ఇది యిలా ఉండగా, శాశ్వతముగా నిలిచియుండుదానిని: "దేవుని వాక్యమును" శ్రద్ధగా ఆలకించుట అత్యవసరమైయున్నదని ఒకరు అతిశయోక్తిగా నొక్కి చెప్పనవసరము లేదు.

### “ఇదిగో మీ దేవుడు!” (9-11 వచనాలు)

సీయోనూ, సువార్త ప్రకటించుచున్నదానా,
ఉన్నతపర్వతము ఎక్కుము
యెరూషలేమూ, సువార్త ప్రకటించుచున్నదానా,
బలముగా ప్రకటించుము భయపడక ప్రకటింపుమి.
-ఇదిగో మీ దేవుడు అని యూదా పట్టణములకు ప్రకటించుము.
ఇదిగో తన బాహువే తన పక్షమున ఏలుచుండగా
    ప్రభువగు యెహోవా తానే శక్తిసంపన్నుడై వచ్చును
ఆయన ఇచ్చు బహుమానము ఆయనయొద్ద నున్నది
ఆయన చేయు ప్రతీకారము ఆయనకు ముందుగా నడచుచున్నది.
గొఱ్ఱెలకాపరివలె ఆయన తన మందను మేపును
తన బాహువుతో గొఱ్ఱెపిల్లలను కూర్చి రొమ్మున ఆనించుకొని మోయును.
పాలిచ్చువాటిని ఆయన మెల్లగా నడిపించును.

“భయపడకుము” (9 వచనం) అను పదజాలము తరువాత కొన్ని అధ్యాయములలో తరుచుగా పునరుక్తమగుతున్నది.[8] “ఇదిగో మీ దేవుడు” అనునది యూదా ప్రజలకు ప్రకటింపబడవలసిన “సువార్తయై” ఉండెను. ఇది నిరీక్షణ సందేశములోని ప్రధానాంశమై యున్నది. దేవుడు తన ప్రజలను విసర్జింపలేదు. వారు వారి స్వంత సామర్థ్యములపై ఆధారపడక, వారి చుట్టూర ఉన్న దేశములతో గల స్నేహసంబంధములపై ఆనుకొనక, అబద్ధ ప్రవక్తల మాటలు ఆలకించక, వారు ఆయనతట్టు చూడవలసి యున్నది.

“యెహోవా బాహువే తన పక్షమున ఏలును” (10 వచనం) అను వాక్యము దేవుడు తన సంకల్పములను నెరవేర్చుకొనుటకు ఆయనకు గల బలమునకును అధికారమునకును సంకేతముగానున్నది.[9] ఈ అలంకారిక దృష్టాంతము దేవుడు ఇశ్రాయేలీయుల నిర్గమము సమయములో చేసిన కార్యములు వ్రాయబడియున్న గ్రంథములో పునరావృత్తముగా కనబడుచుండును. ఇశ్రాయేలీయులను ఐగుప్తు దాసత్వములోనుండి విడిపించిన తరువాత యొర్దాను నదిలో లోతులేని ప్రదేశము యొద్ద వారు మోషే యొక్క చిట్టచివరి సందేశము వినునంతవరకు (ద్వితీయోపదేశకాండము 26:8) వారిని నడిపించుటకు (నిర్గమకాండము 6:6) ఆయన మోషేకు ఆజ్ఞాపించి, వారిని విడిపించినది దేవుని బాహువే.

ఆ తరువాత, శక్తి మరియు అధికారముతోకూడిన ఈ అలంకారమును యెషయా వదిలిపెట్టి దేవుని మృదుత్వము మరియు జాలిగల వైపు తిరిగి, “గొఱ్ఱెలకాపరివలె ఆయన తన మందను మేపును” అని చెప్పుచున్నాడు (11ఎ వచనం). దేవుడు తన ప్రజలపట్ల కలిగియున్న మృదువైన శ్రద్ధాళును వ్యక్తము చేయుటకు గొఱ్ఱెల కాపరి గూర్చినది ఒక శక్తివంతమైన అలంకారమైయున్నది. దీనిని చదువుతూ ఉంటే ఇదే అలంకారమును ఉపయోగించుచూ దేవుని సున్నితమైన ప్రేమను మరియు కనికరమును ప్రశంసిస్తూ దావీదు రచించిన గొప్ప కీర్తన 23 వైపు మన మనస్సులు వెంటనే మళ్లును. “నేను గొఱ్ఱెలకు మంచి కాపరిని మంచికాపరి గొఱ్ఱెల కొరకు తన ప్రాణము పెట్టును” (యోహాను 10:11) అనియు; “నేను గొఱ్ఱెల మంచి కాపరిని, నేను నా గొఱ్ఱెలను ఎరుగుదును, నా గొఱ్ఱెలు నన్ను ఎరుగును” (యోహాను 10:14-15) అనియు యేసు చెప్పాడు. గొఱ్ఱెల కాపరి గూర్చిన అలంకారము.

“తన బాహువుతో గొఱ్ఱెపిల్లలను కూర్చి రొమ్మును ఆనించుకొని మోయును. ... అను ప్రకటనలో ముగియుచున్నది (11బి వచనం). దుష్టులకు భయంకరమైన తీర్పును ప్రకటించు ఇదే “బాహువు” విశ్వాసనీయమైన వారిని కనికరముతో బహు మృదువుగా కూర్చును.

## దేవుని గొప్పతనము (40:12-31)

### “దేవుడు తప్ప మరెవరు?” (40:12-17)

భాషాలంకారమైన ప్రశ్నల పరంపరకు ఇవ్వబడునని ఆశించు జవాబుతో, “దేవుడు తప్ప యింకెవ్వరును లేరు” అని చెప్పుచూ ఇశ్రాయేలు సేవించుచుండిన నిజమైన దేవున్ని యెషయా వర్ణించాడు.

> తన పుడిసిటిలో జలములు కొలిచినవాడెవడు?
> జేనతో ఆకాశముల కొల చూచినవాడెవడు?
> భూమిలోని మన్ను కొలపాత్రలో ఉంచినవాడెవడు?
> త్రాసుతో పర్వతములను తూచినవాడెవడు?
> తూనికచేత కొండలను తూచినవాడెవడు?
> యెహోవా ఆత్మకు నేర్పినవాడెవడు?
> ఆయనకు మంత్రియై ఆయనకు బోధపరచినవాడెవడు?
> ఎవనియొద్ద ఆయన ఆలోచన అడిగెను?
> ఆయనకు వివేకము కలుగజేసినవాడెవడు?
> న్యాయమార్గమును గూర్చి ఆయనకు నేర్పినవాడెవడు?
> ఆయనకు జ్ఞానమును అభ్యసింపజేసినవాడెవడు?
> ఆయనకు బుద్ధిమార్గము బోధించినవాడెవడు?
> జనములు చేదనుండి జారు బిందువులవంటివి
> జనులు త్రాసుమీది ధూళివంటివారు
> ద్వీపములు గాలికి ఎగురు సూక్ష్మ రేణువులవలె నున్నవి.
> సమిధలకు లెబానోను చాలకపోవును
> దహనబలికి దాని పశువులు చాలవు
> ఆయన దృష్టికి సమస్త జనములు లేనట్టుగానే యుండును
> ఆయన దృష్టికి అవి అభావముగాను శూన్యముగాను ఎంచబడును.

12వ వచనము మొదలుకొని 14వ వచనము వరకు ధ్రువీకరింపబడుచున్నట్లుగా, భూమ్యాకాశములకు దేవుడు మాత్రమే సృష్టికర్తయై యున్నాడు. సర్వదేవతాగణమనునది లేదు. భూమ్యాకాశములను మరియు దానిలోని సమస్తము సృజించినవాడు ఆయనే. ఆయనకు ఆలోచనకర్త లేడు. 13వ వచనము చేత పౌలు ఆకర్షింపబడినట్లు ఆయన రోమీయులకును కొరింథీయులకును వ్రాసిన తన పత్రికలలో రచించిన దానినిబట్టి తెలియుచున్నది.[10] పౌలు కూడ యెషయా గ్రంథమును శ్రద్ధగా అధ్యయనము చేయుటనుబట్టి యిదే తుది అభిప్రాయమును వెల్లడి చేయుచున్నాడు. ఎవరైనను ఎప్పుడైనను దేవుని ఆత్మకు నిర్దేశనము నివ్వలేదు లేక ఆయనకు ఆలోచనకర్తగా ఉండలేదు.

దేవుని ప్రజలనుబట్టి భయపడిపోయిన శక్తివంతమైన దేశములు దేవునితో పోల్చబడినప్పుడు “చేద నుండి జారు బిందువులు” లేక “త్రాసు మీది ధూళివంటివారు”

అయియుండినవి (15 వచనం). దాని విస్తారమైన అడవులనుబట్టి లెబానోను ఉదహరించి పేర్కొనబడినది (16 వచనం). అయితే ఈ అడవులు కూడ దేవునికి అర్పింపబడవలసిన బలులకు చాలినంత కఱ్ఱను గాని, బలిపశువులనుగాని సమకూర్చజాలవు. మూడు వ్యతిరేకార్థ పదములు దేవునితో పోల్చబడు జనాంగములను బహుబలముగా వర్ణించుచున్నది (17 వచనం). అవి. "లేనట్టుగానే" (*ayin*) అనగా "లేనిది" అని అర్థము; "శూన్యముగాను" (*ephes*) అనగా, "ఉనికిలో లేనిదానికంటే తక్కువైనది" (*tohu*) "అభావముగాను" అనగా, "అస్తవ్యము ... అవాస్తవము, రిక్తము."[11]

## "దేవుని ఎవనితో పోల్చుదుము?" (40:18-26)

> కావున మీరు ఎవనితో దేవుని పోల్చుదురు?
> ఏ రూపమును ఆయనకు సాటిచేయగలరు?
> విగ్రహమును చూడగా శిల్పి దానిని పోతపోయును కంసాలి దానిని బంగారు రేకులతో
> పొదుగును దానికి వెండి గొలుసులు చేయును
> విలువగలదానిని అర్పింపజాలని నీరసుడు పుచ్చని మ్రాను ఏర్పరచుకొనును
> కదలని విగ్రహమును స్థాపించుటకు నేర్పుగల పని వాని వెదకి పిలుచుకొనును.

"పోల్చుట" మరియు "సాటిచేయుట" (18 వచనం) హెబ్రీ మూలము (*damah*) నుండి అనగా, "సామ్యము/పోలిక కలిగియుండుట ... వలె ఉన్నదని యోచించుము" అని అర్థమిచ్చు పదము నుండి తీసికొనబడినవి.[12] John N. Oswalt యిలా చెప్పుచున్నాడు, "దేవుని సర్వాతిశయ శ్రేష్ఠత్వము [పాత నిబంధన] వేదాంతమునకు అత్యంత ప్రాథమికమైన సత్యమైనట్లయితే, దాని వెనువెంటనే స్వభావసిద్ధంగా సంభవించు పరిణామము తరువాత అత్యంత ప్రాథమికమైన సత్యమై యున్నది: ఒకడు దేవుని ప్రతిరూపమును చేయజాలడు."[13] ఒకటవ మరియు రెండవ ఆజ్ఞలేమనగా, "నేను తప్ప వేరొక దేవుడు నీకు ఉండకూడదు" మరియు "పైన ఆకాశమందేగాని క్రింది భూమియందేగాని భూమిక్రింద నీళ్ళయందేగాని యుండు దేని రూపమునయినను విగ్రహమునయినను నీవు చేసికొనకూడదు" (నిర్గమకాండము 20:3, 4).

"విగ్రహము" హెబ్రీ భాషలో వ్రాయబడియున్న 19వ వచనములోని మొదటి మాటయై ఉన్నది. ఉద్ఘాటించి చెప్పుట కొరకు అలా వ్రాయబడినవి. ఈ విభాగములో ఇక్కడ, మరియు యింకా మూడు చోట్ల (41:6, 7; 44:9-20; 46:5-7), వారి చేతికందిన ప్రతి వస్తువుతో ఒక దేవతను చేసికొనువారిని యెషయా ఎత్తిపొడుపు మాటలతో ముంచెత్తాడు. ధనవంతులైతే వెండిబంగారములతో విగ్రహములను చేసికొనుచున్నారు (19 వచనం), పేదలైతే "పుచ్చని మ్రానును ఏర్పరచుకొందురు" (20 వచనం). సాటిలేని దేవున్ని భూమి మీద వారికి అందుబాటులోనుండిన ఏ వస్తువుతోనైనను పోల్చుటవలన ఈ ఇరువురునూ భ్రమతో మోసపోయారు.

> మీకు తెలియదా? మీరు వినలేదా?
> మొదటినుండి ఎవరును మీతో చెప్పలేదా?
> భూమిని స్థాపించుటనుబట్టి మీరు దాని గ్రహింపలేదా?

ఆయన భూమండలముమీద ఆసీనుడై యున్నాడు
దాని నివాసులు మిడతలవలె కనబడుచున్నారు
ఒకడు తెరను విప్పినట్లు ఆయన ఆకాశవైశాల్యమును వ్యాపింపజేసెను
ఒకడు గుడారము వేసినట్లు ఆయన దానిని నివాస స్థలముగా ఏర్పరచెను.
రాజులను ఆయన లేకుండచేయును
భూమియొక్క న్యాయాధిపతులను మాయాస్వరూపులుగా చేయును.
వారు నాటబడగనే విత్తబడగనే
వారి మొదలు భూమిలో వేరు తన్నకమునుపే
ఆయన వారిమీద ఊదగా వారు వాడిపోవుదురు
సుడిగాలి పొట్టును ఎగరగొట్టునట్లు ఆయన వారిని ఎగరగొట్టును.
నీవు ఇతనితో సమానుడవని మీరు నన్నెవనికి సాటి చేయుదురు?
అని పరిశుద్ధుడు అడుగుచున్నాడు.
మీ కన్నులు పైకెత్తి చూడుడి వీటిని ఎవడు సృజించెను?
వీటి లెక్కచొప్పున వీటి సమూహములను బయలు
దేరజేసి వీటన్నిటికిని పేరులు పెట్టి పిలుచువాడే గదా.
తన అధికశక్తిచేతను తనకు కలిగియున్న బలాతిశయముచేతను ఆయన యొక్కటియైనను
విడిచిపెట్టడు.

దేవుడు తన బలమును మరియు అధికారమును లోకము యొక్క సృష్ట్యాదినుంచే అమలుపర్చాడు (21-24 వచనాలు). ఆయనే సర్వోన్నతమైన పరిపాలకుడు. ఆయనతో పోల్చినప్పుడు "ఇహమందలి పరిపాలకులు" మరియు "న్యాయాధిపతులు" అందరు "నిర్ధకమును" "అర్ధరహితమునై" యున్నారు.

18వ వచనములో అడిగిన ప్రశ్నలనే యెషయా, మరలా 25వ వచనములో అడుగుచున్నాడు. దేవునితో పోల్చుటకు సాటియైనవారెవరునూ లేరు. ఆయనే "పరిశుద్ధుడైనవాడు" యెషయా ఒక ప్రవక్తయై యుండుటకు పిలువబడిన (యెషయా 6వ అధ్యాయం) నాటినుంచి కూడ ఈ ఆలోచన ఆయన ఆలోచనల్లోనికి అణువణువుగా చొచ్చుకొనిపోయినది. "దేవునితో పోల్చుటకు ఈ విశాల విశ్వమంతటిలోని ఉనికి కలిగియున్న వస్తువుగాని ప్రాణిగాని ఏదియును లేదు; అత్యున్నతమైన శ్రేణిలన్నిటిలోను ఆయనకు ఆయనే మహోన్నతుడై యున్నాడు."[14]

"మీ కన్నులు పైకెత్తి చూడుడి, వీటిని (తారలను) ఎవడు సృజించెను?" అని యెషయా వ్రాయుచున్నాడు (26 వచనం). "సృజించెను" (*bara'*) అను మాట మిగిలిన ఏ పుస్తకములోకంటెను యెషయా గ్రంథంలో మరి ఎక్కువ తరచుగా తటస్థపడుచు, పాత నిబంధనలో దాదాపుగా 40 సార్లు అగుపించును. 40-48 అధ్యాయములో, ఈ పదము యొక్క నామవాచకము మరియు క్రియా పదము 13సార్లు అగుపించును! దేవుడు వారికి చేయనై యుండిన దానిని తన ప్రజలకు తెలియజెప్పుచూ, ఆయన వారి యెడల గతములో చేసినవాటన్నిటిని కూడా వారికి గుర్తుచేసాడు. ఆదికాండము 1 మరియు 2వ అధ్యాయములలో, దేవుని సృజనాత్మకమైన కార్యకలాపములను వర్ణించుటకు మూడు హెబ్రీ మూల పదములు ఉపయోగింపబడినవి: (*bara',* "సృజించుట"), (*asah,* "చేయుట"), మరియు (*yatsar,* "రూపొందించు" లేక "రూపుదిద్దు"). ఈ మూడు పదములు కూడ విగ్రహములకు తారతమ్యముగానున్న దేవుని కార్యకలాపములను వర్ణించుటకు యెషయా

గ్రంథంలోని ఈ విభాగములో (40–48 అధ్యాయాలు) విస్తరించి ఉపయోగింపబడినవి.

**"దేవునికి చింతలేదా?" (40:27–31)**

యాకోబూ – నా మార్గము యెహోవాకు మరుగైయున్నది
నా న్యాయము నా దేవుని దృష్టికి కనబడలేదు అని
నీవేల అనుచున్నావు? ఇశ్రాయేలూ, నీవేల ఈలాగు చెప్పుచున్నావు?
నీకు తెలియలేదా? నీవు వినలేదా? భూదిగంతములను
సృజించిన యెహోవా నిత్యుడగు దేవుడు
ఆయన సొమ్మసిల్లడు అలయడు
ఆయన జ్ఞానమును శోధించుట అసాధ్యము.
సొమ్మసిల్లినవారికి బలమిచ్చువాడు ఆయనే
శక్తిహీనులకు బలాభివృద్ధి కలుగజేయువాడు ఆయనే.
బాలురు సొమ్మసిల్లుదురు అలయుదురు
యౌవనస్థులు తప్పక తొట్రిల్లుదురు
యెహోవాకొరకు ఎదురు చూచువారు నూతన బలము పొందుదురు
వారు పక్షిరాజులవలె రెక్కలు చాపి పైకి ఎగురుదురు
అలయక పరుగెత్తుదురు సొమ్మసిల్లక నడిచిపోవుదురు.

"అనుచున్నావు" మరియు "చెప్పుచున్నావు" (27 వచనం) అను మాటలు "అనుచున్నారు" మరియు "చెప్పుచున్నారు" అని అర్థమిచ్చుచు హెబ్రీ భాషలో నిరంతరాయ కాలములో ఉన్నవి. అవి జనుల యొక్క ప్రస్తుతపు చిత్తవృత్తిని సూచించుచున్నవి[15]: "నా మార్గము దేవునికి మరుగై యున్నది. మరియు నాకు రావలసిన న్యాయము నా దేవుని గమనికలోనికి వచ్చుటలేదు." ఈ ప్రకటన ద్వారా వ్యక్తము చేయబడిన దేవుని గూర్చిన అభిప్రాయము తప్పుడభిప్రాయమైయున్నది. దేవునికి పట్టింపులేదు లేదా వారి గోడును గమనించుటకు బహు దూరంలో ఉన్నాడు అని ప్రజలనుకొన్నారు.

దేవుని గూర్చిన వర్ణన 28వ వచనములో ఇవ్వబడియున్నది: "నిత్యుడగు దేవుడు, యెహోవా భూదిగంతములను సృజించినవాడు" వారు ఎవరితో వ్యవహరించుచుండిరో ఆ విషయాన్ని ప్రజలు తెలిసికొనునట్లు వారిని ప్రోత్సహించవలసిన అలంకారిక దృష్టాంతమును యెషయా మేళవించాడు. యెషయా దేవుని నిత్యత్వము, దేవుని నిబంధన బంధమును మరియు దేవుని సృజనాత్మక శక్తిని – అన్నింటినీ ఒకే వాక్యములో నొక్కివక్కాణించాడు! అంతమాత్రమేగాక, యెషయా, "ఆయన జ్ఞానమును బోధించుట అసాధ్యము" అని చెప్పాడు. వారు దేవుని మార్గములను ఎన్నటికినీ సంపూర్తిగా అర్థంచేసికొనలేరని గ్రహించుచూ, ఇశ్రాయేలు దేవుని యెదుట అణకువతో వంగి సమస్కరింపవలసి యున్నదని ప్రవక్తకు తెలియును.

"యెహోవాకొరకు ఎదురు చూచువారు నూతన బలము పొందుదురు" (31ఎ వచనం) అని 29–31 వచనాలలో గల అలంకారిక దృష్టాంతము దేవునిపై సంపూర్ణముగా ఆధారపడవలెనని సలహా ఇచ్చుచున్నది. "నన్ను బలపరచువానియందే నేను సమస్తమును చేయగలను" అని పౌలు పలికిన మాటలు మనకు గుర్తుచేయబడుచున్నవి (ఫిలిప్పీయులకు 4:13). ఈ అభిప్రాయము పేతురు ఎంతో ఆత్మవిశ్వాసంతో అభివ్యక్తము చేయుచున్న మాటల

వలనే యున్నది: “తన నిత్యమహిమకు క్రీస్తునందు మిమ్మును పిలిచిన సర్వకృపానిధియగు దేవుడు, కొంచెము కాలము మీరు శ్రమపడిన పిమ్మట, తానే మిమ్మును పూర్ణులనుగాచేసి, స్థిరపరచి, బలపరచును” (1 పేతురు 5:10).

సూచనలు

[1]Clyde M. Woods, *People's Old Testament Notes: Isaiah* (Henderson, Tenn.: Woods Publications, 2002), 169. [2]12:1 22:4; 40:1; 51:3, 19; 57:18; 61:2; 66:13 చూడుము. [3]J. Alec Motyer, *The Prophecy of Isaiah: An Introduction & Commentary* (Downers Grove, Ill.: InterVarsity Press, 1993), 299. [4]Edward J. Young, *The Book of Isaiah,* vol. 3, The New International Commentary on the Old Testament (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1972), 24-25. [5]ఈ “రాజమార్గము” 11:16; 19:23 మరియు 62:10లో పేర్కొనబడియున్నది. [6]Woods, 171. [7]John N. Oswalt, *The Book of Isaiah, Chapters 40-66*, The New International Commentary on the Old Testament (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1998), 53. [8]యెషయా 41:10, 13, 14; 43:1, 5; 44:2; 51:7; చూడు 54:4. [9]యెషయా 30:30; 48:14; 52:10 చూడుము [10]రోమీయులకు 11:33–36; 1 కొరింథీయులకు 2:14–16.

[11]Francis Brown, S. R. Driver, and Charles A. Briggs, *A Hebrew and English Lexicon of the Old Testament* (Oxford: Clarendon Press, 1972), 1062. [12]Ibid, 197-98. [13]Oswalt, 62. [14]Homer Hailey, *A Commentary on Isaiah* (Grand Rapids, Mich.: Baker Book House, 1985; reprint, Louisville, Ky.: Religious Supply, 1992), 339. [15]Motyer, 307.

## వాక్యభాగాన్ని బోధించుట

**ఎడ్డీ క్లోయర్**

### ❖❖❖ ఆపదలో ఆదరణ ❖❖❖
### (40 అధ్యాయం)

ఆపదకరమైన పరిస్థితులను ఎదుర్కొనువారికి దేవుడు ఎటువంటి ఆదరణనిస్తాడు? వంద సంవత్సరముల హిజ్కియా పాలన తరువాత నెరవేరిన ఒక ప్రవచనములో 39వ అధ్యాయం యెషయా గ్రంథం యొక్క మొదటి భాగమును ముగించుచున్నది. యెషయా దేవుని నుండి పొందుకొనిన ఈ సందేశమును హిజ్కియాకు తెలియజెప్పాడు: “రాబోవు దినములలో ఏమియు మిగులకుండ నీ యింటనున్న సమస్తమును, నేటివరకు నీ పితరులు సమకూర్చి దాచిపెట్టినది అంతయును బబులోను పట్టణమునకు ఎత్తికొని పోవుదురని సైన్యములకధిపతియగు యెహోవా సెలవిచ్చుచున్నాడు” (39:6). ఇటువంటి ప్రవచనము తన పరిపాలనా కాలములో సమాధానమును సమకూర్చునని గ్రహించిన హిజ్కియా, “నీవు తెలియజేసిన యెహోవా ఆజ్ఞ చొప్పున జరుగుట మేలే” అని ప్రత్యుత్తరమిచ్చాడు. ఏదిఏమైననూ, రాబోవుచుండిన కష్టము మరియు మరొక యుగమునకు చెందిన ప్రజలకు కలుగు తీవ్రమైన పరీక్ష కాలమును ఈ భవిష్యత్ వాక్కు కంటికి ఎదురుగా ఉన్నట్లు ఊహించుకొన్నది. చిరకాల శ్రమను అనుభవించనై యుండినవారి కొరకు దేవుడేం చేస్తాడు? ఆయన వారికి ఆదరణను అనుగ్రహిస్తాడు. ఈ విధంగా 40వ అధ్యాయం ముందున్న సంకట పరిస్థితి నిమిత్తము

గల దైవికమైన ఆదరణతో ఆరంభమగుచున్నది. దేవుని ఓదార్పులు వెవ్వేరు దిశలలో వెళ్ళి బాధల్లోను భయాందోళనలోను ఉన్నవారందరికి ఆదరణను అనుగ్రహించును.

*ఆయన క్షమాభిక్షలో గల ఓదార్పు* (1, 2 వచనాలు). దేవుడు, "యెరూషలేముతో ప్రేమగా మాటలాడుడి ఆమె యుద్ధకాలము సమాప్తమయ్యెను. ఆమె దోషరుణము తీర్చబడెను, యెహోవా చేతివలన ఆమె తన సమస్త పాపముల నిమిత్తము రెండింతలు పొందెనను సమాచారము ఆమెకు ప్రకటించుడి" అని సెలవిచ్చుచున్నాడు (2 వచనం). ఒక దుర్ఘటన సంభవించినప్పుడు, లేక ఏదైన ఒకదుర్భర దుర్ఘటన సంభవించునేమో అని ఎదురు చూచినప్పుడు, మన పాపములు క్షమింపబడినవనియు మనము దేవునితో సమాధానము కలిగియున్నామనియు మనము జ్ఞాపకమునకు తెచ్చుకొనుట ద్వారా మనకు దేవుని ఓదార్పు కలుగును. దేవునితోగల ఐకమత్యము మరియు అన్యోన్య సంబంధము వలె మనకు మరేదియును నిరీక్షణను మరియు నమ్మికను కలగజేయదు. మన పాపములు క్షమించబడ్డాయి అని మనం ఎరిగియున్నయెడల దేనినైనా మనం సహించగలం.

*దైవకటాక్షముతో కూడిన సంరక్షణలో గల ఓదార్పు* (3–5 వచనాలు). దేవుని ప్రజలు ఎల్లప్పుడు ఆయన సంరక్షణ హస్తముల చాటున ఉందురు. ఈ సత్యమును నమ్మి దానిని మన హృదయములకు హత్తుకొని యుంచుకొనుట వలన మనము ఇతరమైన దేని నుండి యైనను పొందుకొనలేని నమ్మకము మనకు కలుగును. భవిష్యత్తు గూర్చియైతే, యెషయా యిలా చెప్పుచున్నాడు,

> ఆలకించుడి, అడవిలో ఒకడు ప్రకటించుచున్నాడు
> ఎట్లనగా – అరణ్యములో యెహోవాకు మార్గము సిద్ధపరచుడి.
> ఎడారిలో మా దేవుని రాజమార్గము సరాళము చేయుడి.
> ప్రతి లోయను ఎత్తు చేయవలెను
> ప్రతి పర్వతమును ప్రతి కొండను అణచవలెను
> వంకరవి చక్కగాను కరుకైనవి సమముగాను ఉండవలెను.
> యెహోవా మహిమ బయలుపరచబడును
> ఒకడును తప్పకుండ సర్వశరీరులు దాని చూచెదరు
> ఈలాగున జరుగునని యెహోవా సెలవిచ్చియున్నాడు.

ఒక స్థాయిలో, ఈ మాటలు దేవుని ప్రజలు యెరూషలేమునకు తిరిగి వచ్చి దేవాలయమునకు పునఃనిర్మించునట్లు వారి కొరకు ఒక మార్గము సిద్ధపరచబడునని ఘోషించుటకు ఉద్దేశింపబడినవి. ఏదిఏమైనా, రెండవ స్థాయిలో, మరింత ఉన్నత స్థాయీ ప్రవచనము ప్రకారము, మెస్సీయా రాకడకు మార్గమును సిద్ధపర్చుటకు ఏర్పాటు చేయబడిన యోహాను పరిచర్యను వారు ముందుగానే గ్రహించారు (మత్తయి 3:3 చూడుము). క్లిష్ట సమయాల్లో, నమ్మకముంచుచున్న దాసుని హృదయము దేవుడు తన స్వంత రూపకల్పనల కొరకు సర్వలోకమును ఏలుచున్నాడనే వాస్తవము చేత సాయమును పొందుకొనుచున్నది. ఈ సన్నివేశముల వెనుక, మన భౌతిక నేత్రముల దృష్టికి గోచరముకాకుండా, ఆయన కటాక్షము, దేవుని నిత్య సంకల్పములను నెరవేర్చుచు పని చేయుచునేయున్నది. మనము మన దృష్టిని మనమెదుర్కొనుచున్న పరిస్థితులను మించి పైకెత్తి – విశ్వాసము ద్వారా – సమస్తమును దేవుడు జరిగించుచున్నాడని మనకు తెలిసిన సత్యము వైపు మళ్లించవలెను.

*ఆయన విశ్వాసనీయతలో గల ఓదార్పు* (6–11 వచనాలు). మన చుట్టూరనున్న పరిస్థితులు చిక్కులతో నిండియుండి తొట్రుపాటుగా ఉన్నట్లు అగుపించవచ్చును, కాని విశ్వాసము కలిగియున్న నమ్మకము మనము ఈ క్రింది విధముగా చెప్పునట్లు మనలను బలవంతము చేయుచున్నది,

> ఇదిగో తన బాహువే తన పక్షమున ఏలుచుండగా
> ప్రభువగు యెహోవా తానే శక్తిసంపన్నుడై వచ్చును
> ఆయన ఇచ్చు బహుమానము ఆయనయొద్ద నున్నది.
> ఆయన చేయు ప్రతీకారము ఆయనకు ముందుగా నడచుచున్నది.
> గొఱ్ఱెలకాపరివలె ఆయన తన మందను మేపును.
> తన బాహువుతో గొఱ్ఱెపిల్లలను కూర్చి రొమ్మును
> ఆనించుకొని మోయును.
> పాలిచ్చువాటిని ఆయన మెల్లగా నడిపించును (10, 11 వచనాలు).

దేవుడు తన ప్రజలకు వాగ్దానములనిచ్చాడు, అంతమాత్రమేగాక ఆయన ఆ వాగ్దానములను నెరవేర్చక తప్పడు. సైన్యములు మరియు సైనిక వ్యూహములు ఎంతో బలమైనవిగా అగుపించినను, అవన్నియును దేవుని ముందు నిరర్థకమైనవే. మనము కూడ యెషయాతో కలిసి, "జనములు చేదనుండి జారు బిందువులవంటివి" లేక "జనులు త్రాసు మీది ధూళివంటివారు" అని చెప్పగలము (15 వచనం). అంతమాత్రమేగాక, "రాజులను ఆయన లేకుండ చేయును" అనియు "భూమి యొక్క న్యాయాధిపతులను మాయాస్వరూపులుగా చేయును" అనియు మనమెరుగుదుము (23 వచనం). జనములు పైకిలేతురు మరలా క్రిందకు పడిపోదురు, మరియు క్రొత్త నాగరికతలు వచ్చుచుండును, కొంతకాలమునకు అవి పాతపడి గతించిపోవును; కానీ దేవుడు స్థిరుడును, విశ్వాసనీయుడును, మరియు నిత్యుడునై యున్నాడు.

*ఆయన అపరిమితమైన శక్తిలో గల ఓదార్పు* (12 వచనం). మన దేవుడు సర్వశక్తిమంతుడు, ఆయన శక్తి సమస్త శక్తులను మించి యున్నది. సముచితమైన రీతిలో, "తన పుడిసిటిలో జలముల కొలిచినవాడెవడు? జానతో ఆకాశముల కొల చూచినవాడెవడు? భూమిలోని మన్ను కొలపాత్రలో ఉంచినవాడెవడు? త్రాసుతో పర్వతములను తూచినవాడెవడు? తూనికచేత కొండలను తూచినవాడెవడు?" అని యెషయా అడుగుచున్నాడు (12 వచనం). దేవుని శక్తి కొలతవేయబడజాలనిదై యున్నది. ఆయన జ్ఞానము పరిపూర్ణమైనది. ఆయన ఈ లోకములో సర్వవ్యాప్తియై యున్నాడు.

సహజంగానే, దేవుని ఓదార్పు ఆయనయందు నమ్మిక యుంచువారికి మాత్రమే కలుగును (30, 31 వచనాలు). ఆయన వాగ్దానము చేసిన ప్రతీ విషయమును నెరవేర్చుటకు మనము దేవుని యందు నమ్మకముంచినట్లయితే, ఆయన సన్నిధిలో మనము వేచియున్నట్లయితే, మనకు అవసరమైయున్న బలము మనకు లభించును. జీవితములోని అన్ని స్థాయిలకు అవసరమైన శక్తిని ఆయన అనుగ్రహించును. పక్షిరాజు వోలె రెక్కలు చాపి పైకి, పైపైకి ఎగురుటకు కావలసిన శక్తిని పొందుకొందుము. జీవితకాల పరుగు పందెములో ఎంత దూరము పరుగెత్తుచున్నను మనము అలయక సొలయక యుందుము. ఎన్ని రోజులు శ్రమించి పని చేసినను, మనము సొమ్మసిల్లక నడిచిపోవుచునే యుందుము.

## ❖❖❖ అన్ని వేగములకు సరిపడు బలము ❖❖❖
## (40:27-31)

"నీ దేవుడు ఎక్కడున్నాడు? ఆయన నీ పక్షమున శక్తివంతముగాను బహిరంగముగాను ఎందుకు పనిచేయుట లేదు? ఆయన ఎఱ్ఱ సముద్రమును రెండు పాయలుగా చేయుట గాని లేక సూర్యుడు నిలిచిపోవునట్లు చేయుటగాని మేము చూడలేదు!" అని లోకము ఒక విశ్వాసితో అనవచ్చును. ఇటువంటి ప్రశ్నకు మన సమాధానమేమనగా, "దేవుడు మనకు అద్భుతములను వాగ్దానము చేయలేదు. ఏదిఏమైనా, వాస్తవమైన మన అవసరములను సమకూర్చుట ద్వారా ఆయన మన యెడల విశ్వాసనీయుడై యుండునని వాగ్దానము చేసాడు." ఆయన చేయుచున్న కార్యములను మనము కళ్లారా చూడకపోయినప్పటికిని, వాస్తవానికి దేవుడు మన పక్షమున ఎల్లప్పుడు పని చేయుచునే ఉన్నాడు. "ఓ ఇశ్రాయేలూ, నా మార్గము యెహోవాకు మరుగై యున్నది, నా న్యాయము నా దేవుని దృష్టికి కనబడలేదు అని నీవేల అనుచున్నావు" అని యెషయా అడుగుచున్నాడు. అనగా, "దేవుని బలమైన హస్తము పని చేయుటను నీవు చూడలేకపోతున్నందునుబట్టేనా, దేవుడు నీ గూర్చి తగు శ్రద్ధ వహించుట లేదని నీవు చెప్పుచున్నావు?" అని యెషయా అడుగుచుండెను. దేవుని బలమును గూర్చిన సత్యమును మనకు యెషయా 40:27-31 గుర్తు చేయుచున్నది.

*దేవుని బలము మనకు ఎల్లప్పుడు అందుబాటులో యున్నది.* మనకు సహాయము చేయుచుండుటనుబట్టి ఆయన ఎన్నడునూ అలసిపోడు. సంతోషములనైనను పెనుతుఫాను వంటి సంకటములోనైనను, ఆధ్యాత్మిక బలమును ఆయన సమకూర్చును. "నీకు తెలియలేదా? నీవు వినలేదా? భూదిగంతములను సృజించిన యెహోవా, నిత్యుడగు దేవుడు, ఆయన సొమ్మసిల్లడు అలయడు. ఆయన జ్ఞానమును శోధించుట అసాధ్యము. సొమ్మసిల్లినవారికి బలమిచ్చువాడు ఆయనే. శక్తిహీనులకు బలాభివృద్ధి కలుగజేయువాడు ఆయనే" అని యెషయా చెప్పుచున్నాడు (28, 29 వచనాలు). దేవునికి మనలను గూర్చిన అన్ని విషయాలు తెలియును. ఆయనకు తెలియనిదంటూ ఏదీ లేదు. మనకేమి అవసరమో, దానిని మనకిచ్చుటకు ఏది ఉత్తమమైన సమయమో ఆయనకు తెలియును. మనకు బలము కావలసివచ్చినప్పుడు, ఆయన మనకు బలమునను గ్రహించును మనకు శక్తి కావలసివచ్చినప్పుడు ఆయన మనకు బలమునను గ్రహించును; మనకు శక్తి కావలసి వచ్చినప్పుడు, దానిని ఆయన సమకూర్చును.

*మన భౌతిక బలము ఉడిగిపోయినప్పుడు దేవుడు మనకు బలమును సమకూర్చును.* భౌతిక సత్తువ మరియు జీవశక్తి ఏదో ఒక సమయంలో విఫలమగును, కానీ అత్యంత బాధాకరమైన సమయాల్లోను ఉల్లాసభరితమైన వేళల్లోను దేవుడు మన అవసరములను సమకూర్చును. "బాలురు సొమ్మసిల్లుదురు అలయుదురు, యౌవనస్థులు తప్పక తొట్రిల్లుదురు" (30 వచనం). దేవునియందు విశ్వాసముంచువారు పయనించుటకు అవసరమైన బలమును కలిగియుందురు. మనము ఆరోగ్యంగా ఉన్నా లేక అనారోగ్యంగా ఉన్నా, మనము విజయము యొక్క శిఖిరాగ్రముపై ఉన్నా లేక వైఫల్యమనెడు లోయలో ఉన్నా, ప్రతి పరిస్థితిని కనిపెట్టి చూచుచుండు కనికరముగల దేవుడు మన సమస్త అవసరములను తీర్చును.

*దేవుడు మన అవసరములకు సరిపడు తన బలమును, మన స్థాయి ప్రకారము*

*అనుగ్రహించును*. కొన్ని పర్యాయములు, మనము సంకటావస్థలలో ఉన్నప్పుడు, అలంకారిక భాషలో చెప్పుకొంటే, పక్షిరాజువలె రెక్కలు చాపి పైకి ఎగురగలుగునట్లు, మనము ప్రత్యేక బలమును కలిగియుండవలెను. "ఇది బలమైన శోధన" అని మనకు అనిపించు ఏదైన ఒక శోధనను అధిగమించుట కొరకు మనకు శక్తిసామర్థ్యములు కావలెనని కూడ కాంక్షించవచ్చును. దేవుడు ఆ విధమైన బలమును మనకు అనుగ్రహించును. మిగతా సమయాల్లో, మనము ఆయన కొరకు వేచియుండవలెను. మనము జీవితంలో ఎంత దూరము నడిచివెళ్ళినా, నడువాల్సిన దూరము యింకా ఉన్నది గనుక పరిస్థితులు మనము అలయకూడదన్నట్లుండవచ్చును. కాబట్టి మనము వేచియుండవలెను. ఎందుచేతనంటే, ఆయన వాగ్దానములు నెరవేరుటకు సమయము యింకా రాలేదు. మనము ఆయన ఇచ్చిన వాగ్దానములపై ఆధారపడియుంటూ పూర్ణవిశ్వాసము గల నిబ్బరముతో వేచియుండవలెను. మనము ఆయనయందు నమ్మకముంచుచున్నాము గనుక, మనము ఎంత దూరము నడిచినను, పరుగెత్తినను అలయకుండా ఉంచగల బలమును ఆయన మనకిచ్చును. ఇంకా, ఆయనిచ్చిన వాగ్దానములు నెరవేరుచున్న సంకేతములు ఏమియు మనకంటికి కనబడకపోయినప్పటికిని, ఆయనయందున్న మన నమ్మకము కొనసాగుచునే యుండవలెను. దేవుడు మనకు అపజయమును యివ్వడు, ఆయన శోధింపశక్యముకాని తన జ్ఞానము చొప్పున ఆయన యొక్క యుక్త కాలములకు పొందికగానుండు ఒక ప్రణాళికను రూపొందించుచున్నాడు.

నాలుగు గేర్లు ఉన్న ఒక లారీ గూర్చి ఒక సారి ఆలోచించండి. మొదటి గేరు కొండలు మొదలైన ఎత్తు ప్రదేశములను ఎక్కుటకును, ఎక్కువ బరువుని తక్కువ వేగముతో మోసికెళ్లుటకును ఉపయోగింపబడుతుంది అలాగే, రెండవ గేరు తేలికయైన పనులకును, వాలుగా ఉన్న ప్రదేశములలో వెళ్లునప్పుడును, మూడవ గేరు వేగంగా వెళ్ళాల్సియుండు సమతలంగా ఉన్న రోడ్డుపై వెళ్ళునప్పుడును ఉపయోగింపబడును. అలాగా, ఒకొక్క గేరు ఒక వాంఛిత వేగము కొరకు ఉద్దేశింపబడి యున్నదని అర్థమగుచున్నది. అదేవిధంగా, జీవితంలోనూ వెవ్వేరు "వేగములు" ఉన్నవి, గనుక దేవుడు ఆయా "వేగములలో" అవసరమయ్యే ఆయన బలమును అనుగ్రహించునని వాగ్దానము చేసియున్నాడు. అప్పుడప్పుడు మనము గగనతలమంతటి ఏత్తైన చోట్లను ఎగురగలుగునట్లు ఆయన మనకు బలమునను గ్రహించును, మనము పరుగెత్తాల్సిన పరిస్థితులేర్పడినప్పుడు పరుగెత్తగలుగుటకు ఆయన మనకు బలమునిచ్చును, మరియు మనము ఈ సుదీర్ఘ జీవిత పయనంలో నమ్మదగినవారముగా నడుచుకొనునట్లు ఆయన మనకు బలమునిచ్చును. ఆయన సర్వశక్తిమంతమైన బలముగల దేవుడై యున్నాడు. "మీ కన్నులు పైకెత్తి చూడుడి వీటిని (ఈ తారలను) ఎవడు సృజించెను?" (26ఎ వచనం). ఈ తారలను సృజించిన దేవుడే మన అనుదిన జీవితమునకు కూడ దేవుడైయున్నాడు. జీవితములో పోరాటములు ఎదురౌతాయి, అట్లయినప్పటికిని, "యెహోవా కొరకు ఎదురుచూచువారు నూతన బలము పొందుదురు" (31ఎ వచనం).

# వాక్యభాగాన్ని వివరించుట

**నీల్ ప్రయర్**

## ❖❖❖ ఒకడు ప్రకటించుచున్నాడు ❖❖❖
## (40:3, 4)

“ఆలకించుడి, అడవిలో ఒకడు ప్రకటించుచున్నాడు, ఎట్లనగా - అరణ్యములో యెహోవాకు మార్గము సిద్ధపరచుడి; ఎడారిలో మా దేవుని రాజమార్గము సరాళము చేయుడి” (3 వచనం). ఈ వచనమును వినువారిలో అనేకులు, బాప్తిస్మమిచ్చు యోహాను గూర్చి తలంచుదురు. ఏదిఏమైనా, నీవు బాప్తిస్మమిచ్చు యోహాను గూర్చి ఎన్నడూ వినలేదని కొంచెము సేపు ఊహించుకొనుచుండు.

*మొదటి నెరవేర్పు రాష్ట్రాల మధ్య సాగే రహదారి.* దేవుడు తన ప్రజలను బబులోను పట్టణము నుండి వారి స్వస్థలమునకు తెచ్చుటకు రాష్ట్రాల మధ్య సాగే ఒక రహదారిని ఆయన నిర్దేశించనై యుండెను. ఆయన అరణ్యములో ఒక రహదారిని ఏర్పాటుచేయును, మరియు ఎడారిలో ఒక రాజమార్గము నిర్మింపబడును. “ప్రతి లోయను ఎత్తు చేయవలెను. ప్రతి పర్వతమును ప్రతి కొండను అణచవలెను; వంకరవి చక్కగాను, కరుకైనవి సమముగాను ఉండవలెను” అని 4వ వచనము చెప్పుచున్నది. ప్రజలు కొండలెక్కుచు దిగుతు నడిచివెళ్ళరు. వారు చక్కగా గచ్చువేయబడిన మార్గములో నడిచివెళ్లుదురు. ఒక విధంగా చెప్పుకొంటే, అది ఇల్లు చేరేంత వరకు కూడ అత్యంత వేగంగా వెళ్లు మార్గము అయియుండును. దేవుని ప్రజలు వారి ఇంటికి వచ్చెదరు. శేషించిన ఇశ్రాయేలీయులు తిరిగి వచ్చునట్లు దేవుడు అక్షరాలా ఒక అంతర్‌రాష్ట్ర రహదారిని నిర్మించలేదు. కానీ వారు ఎటువంటి సమస్యయైనను లేకుండా తమ స్వస్థలానికి వచ్చెదరని తెలియజెప్పుటకే దేవుడు ఇంత సవివరంగా చెప్పుచుండునని అర్థంచేసికోవలెను.

ఈ విభాగములో అధిక శాతం దేశబహిష్కృతులై చెరగా నుండినవారు తిరిగి వచ్చుట గూర్చి చెప్పుచున్నది. యూదులు వారి చెరనుండి క్రీ.పూ. 536లో యూదా దేశమునకు తిరిగి వచ్చారు. బబులోను క్రీ.పూ. 539లో పారసీక రాజైన కోరెషు వశమైనది. ఇప్పుడు దేశ బహిష్కరణ చేయబడినవారు తిరిగి వారి వారి స్వదేశములకు వెళ్ళవచ్చునని కోరెషు అనుమతించాడు (ఎజ్రా 1:1-3 చూడుము). క్రీ.పూ. 536లో, అనగా దాదాపు మూడు సంవత్సరముల తరువాత, యూదుల మొదటి గుంపు ప్రయాణమై యూదాకు తిరిగి వెళ్లారు.

బబులోను పతనము గూర్చిన కథ రాజైన బెల్షస్సరు ఏర్పాటు చేసిన గొప్ప విందుతో మొదలైనది. రాజు నగరు గోడ పూత మీద ఏదో యొక వ్రాత వ్రాయుచుండిన ఒక హస్తము, వారి విలాసవంతమైన విందును పాడుచేసినది. గోడ మీద వ్రాయబడినదేమనగా, “మెనే, మెనే, టెకేల్, ఉఫార్సీన్” (దానియేలు 5:24బి). ఈ పదజాలము యొక్క అక్షరార్థమేమనగా, “సంఖ్యలు, సంఖ్యలు, తూనికలు, మరియు భాగాహారములు,” అది గణిత శాస్త్రమునకు సంబంధించిన ఒక ప్రశ్నవలె అగుపించినది. అందువలననే రాజు జ్యోతిష్యులను పిలిపించాడు, కానీ ప్రయోజనము లేకపోయింది గనుక చివరకు దానియేలును పిలువనంపించాడు.

దానియేలు ఆ వ్రాత భావమును ఈ క్రింది విధంగా వ్యాఖ్యానించాడు.

> ఈ వాక్యభాగమేమనగా, "మినే" అనగా - దేవుడు నీ ప్రభుత్వవిషయములో లెక్కచూచి దాని ముగించెను. "టెకేల్" - ఆయన నిన్ను త్రాసులో తూచగా నీవు తక్కువగా కనబడితివి. "ఫెరేస్" - నీ రాజ్యము నీయొద్దనుండి విభాగింపబడి మాదీయులకును పారసీకులకును ఇయ్యబడును (దానియేలు 5:25-27).

పారసీకులు బబులోను పట్టణమును కైవశము చేసికొన్నారు. ఒక కథ యిలా చెప్ప బడింది. పారసీకులు యూఫ్రటీసు నది ప్రవాహమును దారిమళ్ళించారు. అప్పుడు పారసీక సైనికులు లోతులేని నదీతలముపై యుద్ధప్రాతిపదికన నడిచివెళ్లి పట్టణములోనికి చొరబడ్డారు. బబులోను దేశ నివాసులు పట్టణ ప్రాకారమును కావలికాయుచుండిరి. కాని పారసీకులు వేల సంఖ్యలో వారి వెనుకనే లోనికి దొమ్మిగా వచ్చిపడ్డారు. ఈ విధంగా బబులోను దేశము పతనమై పారసీకుల పాలయ్యింది.

కోరెషు పారసీక పరిపాలకుడు, ఒక రాజకీయవేత్త, వారిని జయించుటకే వచ్చాడని ఆయన బబులోను దేశ వాసులకు తెలియజెప్పలేదు. వారిని విడిపించుటకు వారి యిష్టదేవత ఆయనను పంపినదని వారికి చెప్పాడు. వారి రాజు వారి ఇష్టదేవతను పూజించుటలేదు లేదా నూతన సంవత్సర ఉత్సవ ఊరేగింపులో వారి దేవతకు ముందుండి ఉరేగింపును నడిపించుటలేదనియు ఆయన వారితో అన్నాడు. గనుక మరుసటి నూతన సంవత్సర ఉత్సవ సమయము వచ్చినప్పుడు, రాజైన కోరెషు ఉత్సవ ఊరేగింపులో వారి దేవత మార్డూక్‌కు ముందుండి ఊరేగింపును నడిపించుచుండెను. గనుక కోరెషు ఒక గొప్ప విమోచనకర్తయని ప్రజలు ఆయన గూర్చి జయవిజయ ధ్వనులు చేశారు.

ప్రాథమికంగా, రాజైన కోరెషు దేశబహిష్కృతులై చెరలోనున్నవారికి ఈ విధంగా చెప్పాడు. "అష్షూరీయుల చేతను బబులోను దేశపరిపాలకుల చేతను మీ స్వస్థలముల నుండి చెరగా కొనిపోబడిన బీదలైన మీరందరు, మీ స్వదేశమునకు తిరిగి వెళ్లుడి! మీ మీ ఇళ్లను నిర్మించుకొనండి; ద్రాక్షా తోటలు నాటండి; మీ దేవునికి ఆలయములను నిర్మించుకొని నా కొరకు కూడ ప్రార్థించండి" అని చెప్పాడు. ఈ ఆలోచనలను వ్యక్తము చేయుచు ఆదేశమువివ్వబడిన శిలాశాసనము, ప్రస్తుతము లండన్‌లోని బ్రిటీష్ వారి పురావస్తు ప్రదర్శనశాలలోనున్న కోరెషు స్థూపకంపై కనుగొనబడినది. కోరెషు ఒక విధంగా చూచినట్లయితే ఇతరుల మనస్సులో అతని గూర్చి మంచి అభిప్రాయ ముద్రలను వేయుటకు అందుబాటులో నుండు అవకాశములను పోగొట్టుకొనుటకు ఇష్టపడిన అతి తెలివైనవాడే. గనుక ఆయన ఎవరెవరిని జయించాడో వారందరి మన్ననలను అందుకొని మంచివాడనిపించుకొన్నాడు.

యూదులు వారి స్వదేశమునకు తిరిగి వెళ్లినది ఈ సమయంలోనే. యూదులు క్రీ.పూ. 606 నుండి 536 వరకు బబులోనులో చెరగా నుండిరి. ఇశ్రాయేలు మరియు యూదా దేశములకు తిరిగి వచ్చిన యూదుల మొదటి గుంపు కొన్ని వాక్యభాగములలో "ఆ కొమ్మ" అని పిలువబడినది. క్రీ.పూ. 536లో ఇశ్రాయేలు దేశమునకు తిరిగి వచ్చిన యూదుల గుంపునకు జెరుబ్బాబెలు నాయకత్వము వహించాడు! (ఎజ్రా 2:2).

యెషయా గ్రంథం 40వ అధ్యాయంలోని సందేశము దేశబహిష్కృతులై బబులోనులో చెరగా నుండినవారి కొరకు ఉద్దేశింపబడినది: దేవుడు వారి స్వదేశమునకు ఒక రహదారిని

నిర్మించు ఆ రోజు వచ్చును. ఈ ప్రవచనమును నెరవేర్చుటకు దేవుడు రాజైన కోరెషును వాడుకొన్నాడు.

*రెండవ నెరవేర్పు:* బాప్తిస్మమిచ్చు యోహాను. బాప్తిస్మమిచ్చు యోహానుకు అన్వయించుటకు కూడ ఈ వాక్య భాగము ఉపయోగింపబడినది. మత్తయి 3:3 యెషయా 40:3నుండి ఉల్లేఖించి చెప్పుచున్నది:

> **ప్రభువు** మార్గము సిద్ధపరచుడి
> ఆయన త్రోవలు సరాళము చేయుడని'
> అరణ్యములో కేకవేయు నొకని శబ్దము
> అని ప్రవక్తయైన యెషయా ద్వారా చెప్పబడినవాడితడే

ఈ ప్రవచనము ఒక ద్వంద్వ ప్రవచనమని పిలువబడుచున్నది. మొదటి నెరవేర్పు దేవుని ప్రజలు వారి స్వదేశమునకు తిరిగి వచ్చునట్లు అరణ్యములో ఒక "రాజమార్గము" రెండవ నెరవేర్పు "బాప్తిస్మమిచ్చు యోహాను."

ఈ వాక్యభాగమునకు మత్తయి కొంచెము భిన్నమైన ఉద్ఘాటన నిచ్చుచున్నాడు. మత్తయి 3లో కేకవేయు ఒకని శబ్దము; బాప్తిస్మమిచ్చు యోహాను, అరణ్యములో ఉండెను. ఏదిఏమైనా, మొదటి నెరవేర్పులో, ప్రభువు మార్గము అరణ్యములో నిర్మింపబడవలసి యుండినది. బబులోను నుండి తిరిగి వచ్చుటను సూచించుటలో, ఈ ప్రతిపాదనను ఈ క్రింది విధంగా క్రమమైన గుర్తులో పెట్టబడవలెను: "అరణ్యములో, 'ప్రభువు మార్గమును సిద్ధపరచుడి, అని కేకవేయుచున్న ఒకని శబ్దము.' " (ఇక్కడ, "అరణ్యములో" అను పదము, మార్గము ఎక్కడ సిద్ధపరచబడవలెనో తెలియజెప్పుచూ, "సిద్ధపరచుడి" అను పదమును పరివర్తించుచున్నది.) ఈ ప్రవచనము బాప్తిస్మమిచ్చు యోహానును సూచించుటకు, పెట్టవలసిన క్రమమైన గుర్తులు మరొక విధంగా పెట్టబడవలెను: " 'ప్రభువు మార్గము సిద్ధపరచుడి, ఆయన త్రోవలు సరాళము చేయుడి' అని అరణ్యములో ఒకడు కేకవేయుచున్నాడు." (ఇక్కడ, "అరణ్యములో" అను పదము, కేకవేయుచున్నవాడు ఎక్కడ నుండి కేకవేయుచున్నాడో తెలియజెప్పుచు, "కేకవేయుచున్నాడు" అను పదమును పరివర్తనము చేయుచున్నది.)

## ❖❖❖ "ఇదిగో మీ దేవుడు!" ❖❖❖
## (40:9-11)

యెషయా "సువార్త ప్రకటించుచున్నవాని" గూర్చి చెప్పుచున్నాడు (9 వచనం), ఆ రోజుల్లో ప్రజలకు ఇ-మెయిల్ సౌకర్యము లేదు. సమాచారములను అందించుకొనుటకు ఈ రోజుల్లో మనకున్నన్ని సదుపాయములు ఆ రోజుల్లో లేవు. పరుగెత్తేవాడు వార్తలను ఒక స్థలం నుండి మరొక స్థలానికి చేరవేయుచుండెను. పరుగెత్తుచు వచ్చుచున్నవాడు యెరూషలేము పట్టణములోనికి ప్రవేశించినట్లు ఈ వచనాలు చిత్రీకరించుచున్నవి. పర్వత శిఖరముల పైకెక్కి, "ఇదిగో మీ దేవుడు. దేవుని ప్రజలు ఇంటికి వచ్చుచున్నారు" అని వాడు పలుకుచున్నాడు. George Frederick Handel "మెస్సీయా" అను తన రచనలో గల ఈ మాటలకు స్వరకల్పన చేశాడు: "ఓ, సీయోనుకు సంతోషకరమైన సువర్తమానమును చెప్పుచున్నవాడా, ఇదిగో, ఇదిగో, ఇదిగో, నా దేవుడు."

పరుగెత్తుచుండినవాడు యెరూషలేము పట్టణములోనికి పరుగెత్తి ఇక్కడ ఊరకనే తిరుగులాడుచుండిన వారితో, “ఇదిగో, మీ దేవుడు మీ ప్రజలను మీ ఇంటికి తీసికొని వచ్చుచున్నాడు. మనము మరలా సజీవులమగుదుము. మన దేశము పునరుద్ధరింపబడును” అని చెప్పుచున్నాడు. ఈ సందేశము నిరీక్షణతో కూడినదై యుండినది. దేవుడు శక్తిసంపన్నుడై వచ్చి మృదువైన ఒక గొఱ్ఱెలకాపరివలె తన మందను మేపును (10, 11 వచనాలు).

## ❖❖❖ “చేదనుండి జారు బిందువు” ❖❖❖
## (40:15–17)

ఎవరో ఒకరు, “ఆ అందులో ఏమున్నది, అది కేవలము చేదలో ఒక బిందువు వంటిదే” అని చెప్పిన భావ ప్రకటనను మీరు వినియుందురు. 15వ వచనము సరిగ్గా ఈ భావమును తెలియజెప్పుటలేదు. అనేక అనువాదములలో, “ఒక చేద నుండి” అని వ్రాయబడియుండును. ఎవరైనా ఒకరు వారి చేదలో నుండి ఒక చుక్క నీటిని బయటకు ఒలకబోసుకొన్నట్లయితే, అందువలన అగుపించే వ్యత్యాసమును ఎవరూ చెప్పలేరు. అదే విధంగా, త్రాసు మీదనున్న ధూళి వలన తూకములో ఎటువంటి తేడాయైనను తెలియదు. సర్వసృష్టికర్తయైన దేవుని దృష్టి కోణంలో భూదిగంత నివాసులు అదే విధంగానున్నారు: “... ఆయన దృష్టికి సమస్త జనములు లేనట్టుగానేయుండును, ఆయన దృష్టికి అవి అభావముగాను శూన్యముగాను ఎంచబడును” (16, 17 వచనాలు). ఈ ఘోషణలో యెషయా బబులోనును చేర్చియున్నాడు.

## ❖❖❖ “భూమండలము” ❖❖❖
## (40:21, 22)

యెషయా ప్రకారము దేవుడు “భూమండలమునకు పైన ఆసీనుడై యున్నాడు” (22 వచనం). దేవునినుండి వచ్చు తెలివికి ఇదొక ప్రమాణమని క్రైస్తవ నిదర్శనముల గూర్చిన ప్రసంగములలో కొందరు ప్రకటించారు. వారేమంటారంటే, “మాగెల్లన్, భూమి చుట్టూర ప్రయాణము చేసి భూమి గుండ్రముగా ఉన్నదని రుజువుచేసిన దాని కంటే ఎంతో కాలమునకు మునుపే, దేవుడు భూమండలమునకు పైన సింహాసనాసీనుడై కూర్చున్నాడు గనుక భూమి గుండ్రముగా ఉన్నదని బైబిలు తెలియజేసినది” అని పలికారు.

ఇటువంటి ప్రసంగముల గూర్చి నాకు అనుమానాస్పదముగా ఉన్నది. యెషయా కేవలము క్షితిజము (నేల నింగి కలిసినట్లు కనబడు చోటు) గూర్చి పలికియుండవచ్చును. ఒకరు నిలబడి చుట్టూర చూచినప్పుడు, క్షితిజము ఒక పెద్ద వలయము వలె అగుపించును. క్రైస్తవ నిదర్శనముల గూర్చి నేను వినిన అత్యధిక ప్రసంగములు నిజానికి క్రైస్తవ్యము విషయంలో ఏమాత్రమును తోడ్పడలేదు. వారు నమ్ముచున్న దానికి నిదర్శనమని వారు ఉపదేశించు విషయాల గూర్చి క్రైస్తవ్యము విషయంలో ఏ మాత్రమును తోడ్పడలేదు. వారు నమ్ముచున్న దానికి నిదర్శనమని వారు ఉపదేశించే విషయాల గూర్చి క్రైస్తవులు అప్రమత్తముగా ఉండవలెను.

“భూమి యొక్క నాలుగు మూలలు” గూర్చి కూడా బైబిలు తెలియజెప్పుచున్నది (యెషయా 11:12). యెషయా 40:22ను బైబిలు సంబంధమైన ముందెలివికి ఒక రుజువుగా

ఉపయోగించిన ప్రబోధకుడు, భూమి గుండ్రముగా నున్నదని బైబిలు బోధించుచున్నదను తన సిద్ధాంతముతో దీనిని ఎలా ముడిపెట్టగలడు? మన విశ్వాసము "వినుటకు న్యాయంగా కనిపించే వాదము" అని పిలువబడు దానిపై, అది వాస్తవమే అన్నట్లగుపించినా వాస్తవమునకు అది ఒక తప్పుడు అభిప్రాయము మీద ఆధారపడియున్న వాదముపై, ఆధారపడి యుండనవసరము లేదు. మనము ఇటువంటి హేతువాదములకు దూరముగా ఉంటూ వాటి నుండి తప్పించుకొనవలెను.

## ❖❖❖ "మిడతలు మరియు పొట్టు వలె ❖❖❖ (40:22-24)

దేవుని దృష్టికోణంలో, భూదిగంత నివాసులందరు మిడతలవలె ఉన్నారు. నేను విమానంలో ప్రయాణం చేస్తూ పైన గాలిలో ఎగురుచుండిన తొలి రోజుల్లో, చాలాసార్లు కిటికిలో నుండి క్రిందికి చూస్తూ చిన్న చిన్న చీమలు పరుగులెత్తుచున్నట్టు గమనించుచుండెడివాడను. మోటారు కార్లన్నీ నల్లులవలె అగుపించాయి. అప్పుడు నేను, "దేవునికి మనము ఎల్లప్పుడు ఇలాగే అగుపిస్తాముకదా" అని నా మనస్సులో అనుకొన్నాను. దేవుడు ఈ దృశ్యాన్ని ఎప్పుడు చూస్తునే ఉంటాడు. భూనివాసులు ఆయనకు మిడతలవలె ఉన్నారు.

ఆయన రాజులను లేకుండ చేయును. భూమి యొక్క న్యాయాధిపతులను అర్థరహితమైనవారిగా చేయును. ఆయన కేవలము వారి మీద ఊదగానే, వారు వాడిపోయి పొట్టువలె ఎగరగొట్టబడుదురు (23, 24 వచనాలు). ఒకడు ఒక బల్ల మీదున్న దూళిని ఊదివేసినట్లుగా, ఎంతటి శక్తివంతమైన నాయకులనైనను కేవలము దేవుని ఊపిరే వారు భూమి మీద లేకుండా తుడిచివేయును.

## ❖❖❖ "మీ కన్నులు పైకెత్తి చూడుడి" ❖❖❖ (40:25, 26)

మనము దేవునిని ఎవరితో పోల్చగలము? ఆయన నక్షత్రములను సృజించుటయేగాక ఆయన వాటిలో ఒక్కొక్క దానిని వాటి పేర్లతో సహా ఎరుగును (26 వచనం). మానవుని నేత్రము సృష్టిలోని సుమారు ఆరు లక్షల నక్షత్రములను చూడగలదని నేను విన్నాను. గనుక వాటిని లెక్కపెట్టాలని నేను ప్రయత్నించాను, కానీ లెక్కప్రతిసారి తప్పిపోవుచునే యున్నది. నేనెక్కడ మొదలు పెట్టానో గుర్తుండుట లేదు. అంతరిక్షమును మనము తరచి పరీక్షించుటకు నేడు మనకు అందుబాటులో నున్న దుర్భిణి యంత్రములు మరియు సాంకేతిక విజ్ఞానమునుబట్టి దేవునికి వందనములు, కోట్లకొలది నక్షత్రములు ఆకాశంలో వ్రేలాడుచున్నాయని నిపుణులు చెప్పుచుందురు. దానికి ఆవల యింకా ఏమున్నదో ఎవరికి ఎరుక? దానిని ఏ మానవుడైనను ఎన్నటికైనను కనుగొనగలడని ఎదురుచూడలేదు. కానీ దేవుని యెరుగును. భూమిపై ఉన్న ధూళంతటి మొత్తమును సహితము ఆయన ఎరిగియున్నాడు. సముద్రములలో ఎన్ని నీటి చుక్కలున్నాయో ఆయనకు తెలియును. ఆకాశంలో ఎన్ని నక్షత్రములున్నవో ఆయనకు తెలియును.